


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా    సంపుటి : 01    సంచిక: 41    మంగళవారం 19, మే 2026    పేజీలు : 08    వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


## ఇళ్ళకు వెలుగు...

# జీవితాలు కనుమరుగు





- జనావాసాల మధ్యలో హైటెన్షన్ విద్యుత్ లైన్లు
- పెరుగుతున్న బ్లడ్ క్యాన్సర్ భయాలు
- ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న పరిశోధనలు
- ప్రాణాలు తీసే ప్రమాదం ఉన్నప్పుడు ఇళ్ల మధ్యన ఈ లైన్లు ఎందుకు?

ఏపీ బ్యూరో (ప్రజా సీమ) :దేశం అభివృద్ధి చెందుతోంది. గ్రామం నుంచి మహానగరం వరకు విద్యుత్ వెలుగులు విస్తరించాయి. ఒకప్పుడు సాయంత్రం అయ్యిందంటే చీకటిలో మునిగిపోయే ఊర్లు ఇప్పుడు అర్ధరాత్రి వరకూ మేల్కొని ఉంటున్నాయి. వ్యవసాయం విద్యుత్‌పై ఆధారపడుతోంది. పరిశ్రమలు విద్యుత్‌పై నడుస్తున్నాయి. ఆస్పత్రులు, ఐటీ కంపెనీలు, డిజిటల్ వ్యవస్థలు అన్నీ విద్యుత్ చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ నాగరిక జీవనానికి వెన్నెముకలా నిలిచినది విద్యుత్ వ్యవస్థ. ఈ వ్యవస్థకు రక్తనాళాల్లా దేశమంతా వ్యాపించి ఉన్నవి హైటెన్షన్ విద్యుత్ లైన్లు. కానీ వీటి ఏర్పాటు విషయంలో ప్రజారోగ్యాన్ని పెద్దగా పరిగణనలోకి తీసుకోకపోవడం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది.

**హైటెన్షన్ విద్యుత్ ఎందుకు అవసరం?**

విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి అయ్యే పవర్‌ను చాలా దూరాలకు సరఫరా చేయాలంటే హైటెన్షన్ లైన్లు తప్పనిసరి అవుతాయి. తక్కువ వోల్టేజ్‌లో విద్యుత్ పంపితే మార్గమధ్యంలో భారీగా శక్తి నష్టం జరుగుతుంది. వైర్లు వేడెక్కిపోతాయి. అందుకే విద్యుత్‌ను వేల, లక్షల వోల్టుల స్థాయికి పెంచి హైటెన్షన్ లైన్ల ద్వారా పంపిస్తారు. ఇలా అధిక వోల్టేజ్‌లో పంపడం వల్ల విద్యుత్ నష్టం తగ్గుతుంది. తర్వాత సబ్‌స్టేషన్లలో ఆ వోల్టేజ్‌ను తగ్గించి ఇళ్లకు, దుకాణాలకు, పరిశ్రమలకు సరఫరా చేస్తారు. అంటే మన ఇంట్లో వెలిగే చిన్న బల్బ్‌కు వచ్చే విద్యుత్ కూడా ముందుగా భారీ హైటెన్షన్ లైన్ల ద్వారానే ప్రయాణించి వస్తుంది.



**హైటెన్షన్ వైర్లు ఇళ్ల మధ్యలో ఎందుకు?**

ఒకప్పుడు హైటెన్షన్ విద్యుత్ లైన్లు ఊర్లకు దూరంగా, అడవుల మధ్యగా, పొలాల గుండా వెళ్లేవి. కానీ కాలక్రమేణా పట్టణాలు విస్తరించాయి. గ్రామాలు కాలనీలుగా మారాయి. రియల్ ఎస్టేట్ వేగంగా పెరిగింది. దాంతో ఒకప్పుడు వెలవెలబోయిన ప్రాంతాల్లో ఇప్పుడు ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, పాఠశాలలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మితమయ్యాయి. ఫలితంగా భారీ విద్యుత్ టవర్లు ఇప్పుడు జనావాసాల మధ్యలోనే కనిపిస్తున్నాయి. వైర్లు ఇళ్ల మిద్దెలపైగా వెళ్తున్నాయి. బాల్కనీలకు కొన్ని అడుగుల దూరంలోనే హైటెన్షన్ లైన్లు కనిపిస్తున్నాయి. పిల్లలు ఆడుకునే మైదానాల పైనే వేల వోల్టుల విద్యుత్ దూసుకెళ్తోంది. ఇదే ఇప్పుడు ప్రజల్లో భయాన్ని పెంచుతోంది.

**వేల వోల్టుల కరెంట్ ప్రభావం ఏమిటి?**

హైటెన్షన్ లైన్లలో సాధారణ విద్యుత్ కాదు. వేల వోల్టుల శక్తి నిరంతరం ప్రవహిస్తుంటుంది. దాంతో వాటి చుట్టూ ఎలక్ట్రో మేగ్నటిక్ ఫీల్డ్స్(విద్యుత్-చుంబక క్షేత్రాలు) ఏర్పడతాయి. ఇవి కంటికి కనిపించవు. వాసన రాదు. కానీ అవి ఉంటాయని శాస్త్రం చెబుతోంది. మనిషి శరీరం కూడా ఒక జీవ విద్యుత్ వ్యవస్థే. గుండె కొట్టుకోవడం నుంచి మెదడు ఆలోచించడం వరకు ప్రతిదీ సూక్ష్మ విద్యుత్ సంకేతాల ఆధారంగానే జరుగుతుంది. అలాంటి శరీరం చుట్టూ నిరంతరం బాహ్య విద్యుత్-చుంబక క్షేత్రాలు ఉండటం వల్ల దీర్ఘకాలిక ప్రభావాలు ఉంటాయా అన్నదానిపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థకు అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధనా కేంద్రం తక్కువ ఫ్రీక్వెన్సీ గల ఎలక్ట్రో మేగ్నటిక్ ఫీల్డ్స్‌ను “క్యాన్సర్‌కు కారణమయ్యే అవకాశం ఉన్న అంశాలు” జాబితాలో చేర్చడంతో ప్రజల్లో ఆందోళన మరింత పెరిగింది.

**క్యాన్సర్ అంటే ఏమిటి?**

మన శరీరం కోట్లాది కణాలతో తయారవుతుంది. ప్రతి కణం ఒక నియంత్రణలో పెరుగుతుంది, పని చేస్తుంది, అవసరమైతే చనిపోతుంది. కానీ కొన్నిసార్లు ఆ సహజ నియంత్రణ వ్యవస్థ దెబ్బ తింటుంది. అప్పుడు కొన్ని కణాలు అదుపు లేకుండా పెరగడం ప్రారంభిస్తాయి. అవే తర్వాత గడ్డలుగా మారి క్యాన్సర్‌కు దారి తీస్తాయి. పొగతాగడం, ప్రమాదకర రసాయనాలు, కాలుష్యం, కొన్ని రకాల రేడియేషన్ వంటి అంశాలు కణాల సహజ వ్యవస్థను దెబ్బతీస్తాయని వైద్య శాస్త్రం చెబుతోంది. హైటెన్షన్ లైన్ల చుట్టూ ఉండే విద్యుత్-చుంబక క్షేత్రాలు కూడా దీర్ఘకాలంలో శరీరంపై ప్రభావం చూపుతాయా అన్నదానిపై ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నాయి. అయితే ప్రమాదం లేదని కూడా ఏ అధ్యయనమూ చెప్పకపోవడం గమనార్హం. ముఖ్యంగా ఇలాంటి ప్రాంతాల్లో నివసించే పిల్లల్లో బ్లడ్ క్యాన్సర్ ప్రమాదం పెరిగే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు సూచించడంతో ఈ అంశం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది.

**గ్రామాల్లో భయాలు చిన్నవి కావు**

పొలాల్లో హైటెన్షన్ లైన్ల కింద పని చేసే రైతులు, కూలీలు అనేక ఆరోగ్య సమస్యలను చెబుతున్నారు. తలనొప్పులు, నిద్రలేమి, తల తిరగడం, చేతులు మొద్దుబారడం, గుండె దడ పెరగడం వంటి సమస్యలు తమకు తరచూ

2లో

# వారసత్వ వైభవానికి ప్రతీక నాగార్జునకొండ -- అమరావతి మ్యూజియం

## -అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు



అమరావతి బ్యూరో (ప్రజాసీమ): చరిత్రను భావితరాలకు అందిస్తూ ప్రపంచ సంస్కృతులను ఏకం చేసే మహత్తర కేంద్రాలుగా మ్యూజియంలు నిలుస్తున్నాయని అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, పల్నాడు జిల్లా పర్యాటక మండలి సభ్యుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మ్యూజియాలు కేవలం పురాతన వస్తువుల ప్రదర్శనశాలలు మాత్రమే కాకుండా మానవ నాగరికతకు అద్దం పట్టే జ్ఞాన భాండాగారాలని పేర్కొన్నారు. నాగార్జునకొండలోని కేంద్ర పురావస్తు శాఖ సంగ్రహాలయం ప్రపంచ బౌద్ధ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. బౌద్ధ మహాచార్యుడు నాగార్జునుడి ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో బౌద్ధ అవశేషాలు, శిల్పాలు, శాసనాలు, చారిత్రక ఆధారాలు భద్రపరచబడి ఉండటం విశేషమన్నారు. ప్రపంచ దేశాల నుంచి బౌద్ధ భిక్షువులు, పర్యాటకులు నాగార్జునకొండను సందర్శిస్తూ భారతీయ బౌద్ధ వైభవాన్ని తెలుసుకుంటున్నారని చెప్పారు.

**భారతీయ శిల్పకళకు గర్వకారణం**

అమరావతి మ్యూజియం భారతీయ శిల్పకళకు గర్వకారణమని కొనియాడారు. అమరావతి స్తూప అవశేషాలు, బుద్ధుని శిల్పాలు, పూర్ణకుంభాలు, అశోక చిహ్నాలు వంటి అపురూప కళాఖండాలు భారత చారిత్రక మహిమను ప్రపంచానికి చాటుతున్నాయని తెలిపారు. అమరావతి శిల్ప సంపదకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. గుంటూరులోని బౌద్ధ శ్రీ మ్యూజియం కూడా బౌద్ధ వారసత్వ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సంగ్రహాలయాలు విద్యార్థులు, పరిశోధకులు, పర్యాటకులకు చరిత్రపై అవగాహన పెంపొందించే విజ్ఞాన కేంద్రాలుగా

2లో



PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో సామాన్యుల జేబులకు చిల్లు

**- వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మదనపల్లెలో నిరసన**

**- హాజరైన ఇంచార్జి నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి**





మదనపల్లె (ప్రజా సీమ) : వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు ఇంధన ధరల పెంపుపై నిరసన వ్యక్తం చేస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో కలెక్టరుకి వైఎస్సార్సీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ ధరలు అధికంగా ఉండటంతో ప్రజలపై పడుతున్న భారాన్ని నిరసిస్తూ,వైయస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో సోమవారం మదనపల్లె నియోజకవర్గంలో పెద్దఎత్తున హాజరైన వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలతో కలసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మదనపల్లె నియోజక వర్గ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్,మాజీ శాసన సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధిలో చివరి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్,ఇంధన ధరల విషయంలో మాత్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెట్రోల్ బంకుల దగ్గర సెల్ఫీలు తీసుకున్న వారు నేడు ఏమయ్యారని,వ్యాట్ పేరుతో ప్రజలపై బాదడమే దేశానికి ఏపీ రోల్ మోడలా అని ఎద్దేవా చేశారు.సెస్‌ల పేరుతో ప్రజల జేబులు ఖాళీ చేయడమే విజన్ ఆంధ్రప్రదేశా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ రాజధాని న్యూఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.97.77 ఉండగా,అమరావతిలో అది రూ.113.62కు చేరిందని తెలిపారు.అలాగే గుజరాత్ లో డీజిల్ ధర రూ.93.75 ఉందని గుర్తుచేశారు.పక్క రాష్ట్రాలైన తమిళనాడు,కర్ణాటక,కేరళం తో పోల్చినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు లీటరుకు అదనంగా రూ.4 నుండి రూ.10 వరకు ఎక్కువ చెల్లిస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం అదనపు వ్యాట్,రోడ్డు సెస్ పేర్లతో ప్రజలపై ఏటా సుమారు రూ.10 వేల కోట్ల అదనపు భారం మోపుతోందని ఆరోపించారు.ఆదాయం పెంపు పేరుతో 2014 నుంచే ప్రజలపై పన్నుల భారం మోపడం అన్యాయమని మండిపడ్డారు.రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పెట్రోల్,డీజిల్‌పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్ ను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు ఎన్ అనీషా రెడ్డి,మాజీ మునిసిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,రామసముద్రం జడ్పీటీసి సి.హెచ్ రామచంద్రా రెడ్డి,మాజీ ఎంపిపి వెంకట రమణారెడ్డి,వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,మండల కన్వీనర్లు కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి,కేశవ రెడ్డి,దండు కరుణాకర్ రెడ్డి,జన్నె శేషాచలపతి నాయుడుశారదా రెడ్డి, తిమ్మయ్య,రెడ్డి వీరే గౌడ్,కొండూరు కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు ఎన్.మస్తాన్ ఖాన్,లియాఖత్ అలీ,ఎస్.కె.ఇర్ఫాన్,గుండ్లూరు రఫీ,ఆర్.ఐ రమణా రెడ్డి,క్వాలిటీ నట్స్ తాజ్ బాషా,కొత్తపల్లి మహేశ్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి నాగార్జున నాయుడు,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,మాధవ రెడ్డి,పనసమాకులపల్లె రాజు,మాజీ సర్పంచులు నాగరాజ రెడ్డి,మహేశ్,శరత్ రెడ్డి,శంకర్ నాయక్,రమణ,అపర్ణ,బీరంగి రేవతి,నందిని తాజ్,నాగమణి,మంజుల,ధనలక్ష్మి,లలితమ్మ,వినుతా భాయి,నూరుల్లా,నర సింహులు నాయుడు,గ్రానైట్ మహేశ్,పవన్ తేజ,రమణ,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తన భూమిని మరొకరి పేరుపై నమోదు చేశారని పట్టాదారుడి ఫిర్యాదు



పుల్లంపేట(ప్రజా సీమ) తిరుపతి జిల్లా పుల్లంపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కొత్తకోట నారాయణయ్య అనే పట్టాదారుడు రెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలో తన భూమికి సంబంధించిన సమస్యపై అధికారులకు వినతి పత్రం సమర్పించారు. తాను కొనుగోలు చేసి సాగులో ఉంచుకున్న భూమిని ఆన్‌లైన్ రికార్డుల్లో మరొకరి పేరైన పెద్దిరాజు శ్రీదేవి పేరిట నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై పునర్విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని కోరారు. తన భూమికి సంబంధించిన ఈసీ నకళ్లు, ఆర్ఎస్ఆర్, పాత పత్రాలు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు తదితర ఆధారాలను తహసీల్దార్ పుల్లారెడ్డికు అర్జీ రూపంలో అందజేశారు.ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన న్యాయం జరగలేదని, ఆర్డీవో కోర్టును కూడా ఆశ్రయించినట్లు నారాయణయ్య తెలిపారు. మరోసారి సంబంధిత అధికారులు తన పత్రాలను పరిశీలించి, ఆన్‌లైన్‌లో ఇతరుల పేరుపై నమోదైన భూమిని తిరిగి తన పేరుపై నమోదు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వారసత్వ వైభవానికి ప్రతీక నాగార్జునకొండ -- అమరావతి మ్యూజియం

నిలుస్తున్నాయని చెప్పారు.

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మ్యూజియంల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో నాగార్జునకొండ, అమరావతి ప్రాంతాలను అంతర్జాతీయ పర్యాటక--ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. "సంగ్రహాలయాలు గత చరిత్రను భద్రపరిచే ప్రదేశాలు మాత్రమే కాదు... ప్రపంచాన్ని సంస్కృతి, జ్ఞానం, మానవత్వంతో కలిపే శాశ్వత వారసత్వ వేదికలు" అని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు.

# ఇళ్లకు వెలుగు.. జీవితాలు కనుమరుగు

ఎదురవుతున్నాయని చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే పచ్చిగా ఉన్న గడ్డి లేదా పంటను నెత్తిపై పెట్టుకుని ఈ లైన్ల కింద నుంచి వెళ్లేటప్పుడు ఒంట్లో చిన్న మోతాదులో విద్యుత్ పాకుతున్నట్లు అనిపిస్తోందని చెబుతున్నారు. ఇవన్నీ పూర్తిగా శాస్త్రీయంగా నిరూపితం కాకపోయినా ఇంత పెద్ద స్థాయిలో ఒకే రకమైన భయాలు వినిపిస్తున్నప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయడం తగదన్న అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది.

**కోర్టుల దాకా వెళ్లిన వివాదాలు**

హైటెన్షన్ టవర్లకు వ్యతిరేకంగా ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ప్రజలు రోడ్డెక్కారు. తమిళనాడు నుంచి కేరళ వరకు, మహారాష్ట్ర నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు రైతులు తమ పొలాల్లో టవర్లు వేయొద్దని ఆందోళనలు చేశారు. మహిళలు టవర్లెక్కి నిరసనలు తెలిపారు. గ్రామస్తులు విద్యుత్ శాఖ యంత్రాలను అడ్డుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వివాదాలు హైకోర్టులు, సుప్రీంకోర్టు దాకా వెళ్లాయి. ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయన్న అనుమానాలు ఉన్నప్పుడు హైటెన్షన్ వైర్లను జనావాసాల మధ్యగా ఎందుకు తీసుకెళ్లాలి అనే ప్రశ్న ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.

**ప్రపంచ దేశాలు తీసుకుంటున్న జాగ్రత్తలు**

హైటెన్షన్ విద్యుత్ లైన్ల ప్రభావాలపై ప్రపంచవ్యాప్తంగా ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ అనేక దేశాలు "ముందస్తు జాగ్రత్త" విధానాన్ని అనుసరిస్తున్నాయి. యూరప్‌లోని కొన్ని దేశాలు పాఠశాలలు, ఆస్పత్రులు, జనావాసాలకు దూరంగా హైటెన్షన్ లైన్లు ఉండేలా నిబంధనలు అమలు చేస్తున్నాయి. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ వంటి దేశాలు పట్టణ ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ మార్గాల వైపు అడుగులు వేస్తున్నాయి. అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో నివాస సముదాయాల దగ్గర అధిక వోల్టేజ్ లైన్ల నిర్మాణంపై ప్రత్యేక పరిశీలన జరుగుతోంది. కానీ మన దేశంలో మాత్రం ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో ఇళ్ల మిద్దెల పైనుంచే హైటెన్షన్ లైన్లు వెళ్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

**అభివృద్ధి ఎవరు కోరుకోరు... కానీ ఎంత మూల్యానికి**

విద్యుత్ లేకుండా ఆధునిక జీవితం అసాధ్యం. అది నిజం. కానీ ప్రజల ఆరోగ్యంపైనే అనుమానాలే ఉన్నప్పుడు వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి పేరుతో ముందుకు వెళ్లడం అత్యంత ప్రమాదకరం. ఈ పరిస్థితుల్లో హైటెన్షన్ లైన్ల ప్రభావాలపై మరింత లోతైన పరిశోధనలు జరగాలి. జనావాసాల మధ్యగా వెళ్లే లైన్లపై కఠిన విధానాలు రావాలి. ప్రజల భయాలను "అవగాహన లేమి"గా కొట్టిపారేయకుండా శాస్త్రీయంగా సమాధానాలు ఇవ్వాలి. ఎందుకంటే ఇళ్లలో వెలుగు నింపే విద్యుత్... జీవితాల్లో చీకటి నింపకూడదు. వంద ఇళ్లకు మిరుమిట్లు గొలిపే విద్యుత్ లేకపోయినా పర్వాలేదుగానీ నాలుగిళ్లలో చీకట్లు నింపకూడదు.

# సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్ అందుకున్న మిట్స్ విద్యార్థులు

**- హర్షం వ్యక్తం చేసిన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి**



కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎంసిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సీతారాం జిందాల్ ఫౌండేషన్, బెంగుళూరు వారి స్కాలర్‌షిప్ పథకం ద్వారా ఉపకార వేతనాలు లభించాయని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఎంపికైన 42 మందిలో 17 మందికి 51 వేల రూపాయలు మరియు 25 మంది విద్యార్థులకు 33వేల రూపాయలు చొప్పున మొత్తం 16,92,000/- అక్షరాలా పదహారు లక్షల తొంభై రెండువేల రూపాయలు స్కాలర్‌షిప్ పొందడం గర్వకారణమన్నారు.మంచి మార్కులు మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఈ పథకం ద్వారా ఉపకార వేతనాలు లభించాయని తెలిపారు.ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులను మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో- ఛాన్సలర్ ఎన్ ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,సీనియర్ మేనేజర్- స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ అథాహర్ సమీనా,సురేష్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# మా ప్రహరీ గోడను తొలగించేందుకు విఫలయత్నం చేస్తున్నారు

**- కన్నీటిపర్యంతమైన వాసు కుటుంబ సభ్యులు**

**- పీజీఆర్ఎస్ నందు జిల్లా కలెక్టరుకి వినతి**



మదనపల్లె (ప్రజా సీమ) : మా స్వాధీనంలో కలిగిన స్థలంలో నిర్మించుకున్న ప్రహరీ గోడను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు విఫలయత్నం చేశారని వాసుదేవ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం పిజిఆర్ఎస్ నందు జిల్లా కలెక్టరుకి వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వాసుదేవ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 1997వ సంవత్సరంలో తాము నీరుగట్టువారిపల్లి,జన్మభూమి కాలనీ నందు స్థలం కొనుగోలు చేశామని క్రితం అందులో ఇంటిని నిర్మించుకొని మగ్గాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నామన్నారు.అయితే ఇంటి పరిసరాల నుండి ఇటీవల విషసర్పాలు వస్తుండడంతో ప్రహరీ గోడ నిర్మించుకున్నామన్నారు.కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతి లేదంటూ శుక్రవారం సాయంత్రం మున్సిపల్ టిపిఎస్ రెడ్డెమ్మ నోటీస్ ఇచ్చిన 12 గంటలు గడవకనే శనివారం ఉదయం 6 గంటలకు ప్రహరీ గోడను కూల్చేందుకు సచివాలయ సిబ్బంది,పోలీస్ ప్రొటెక్షన్,జేసీబితో వచ్చారని ఆరోపించారు.సమయం అడిగినా ఇవ్వకుండా కూల్చేందుకు ప్రయత్నం చేశారని వాసుదేవ కన్నీటి పర్యంతమయ్యారు.మాపైన కుట్ర జరుగుతోందని మా భూమిలో నిర్మాణాలు కూల్చేందుకు మున్సిపల్ సిబ్బంది అత్యుత్సాహం చూపుతున్నారని కలెక్టరుకు అర్జీ ఇచ్చారు.వీరికి బీసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ తన మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో బీసీలపై దాడులు,దౌర్జన్యాలు మితిమీరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ ఓట్లతో గద్దెనెక్కిన నాయకులు బీసీలకు సమస్యలు వస్తే ఎందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించారు.చేనత కార్మికుడు వాసుదేవ కుటుంబంపై మునిసిఫల్ అధికారులు కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నారని,జిల్లా కలెక్టర్ వారి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసి నాయకులు చిన్నరెడ్డెప్ప,నాగేంద్ర,రామ్మోహన్,రెడ్డిశేఖర్,వెంకటేష్ కుమార్,చంద్రయ్య, వెంకటేష్, బాలచంద్ర,మునీంద్ర, నాగేంద్ర,శంకర,ప్రమీలమ్మ,విజయకుమారి,కళావతిలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల శ్రేయస్సుకు ఎన్.ఎం.యు.ఎ నిరంతరం కృషి

**- న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలి**

**- కడప జోనల్ అధ్యక్షులు పి.వినోద్ బాబు డిమాండ్**



మదనపల్లె (ప్రజా సీమ) : ఆర్టీసీ ఉద్యోగుల శ్రేయస్సుకు ఎన్.ఎం.యు.ఎ నిరంతర కృషిచేస్తోందని,ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కడప జోనల్ అధ్యక్షులు పి.వినోద్ బాబు డిమాండ్ చేశారు.సోమవారం పి.మునికృష్ణయ్య,రీజినల్ కార్యదర్శి అన్నమయ్య,పివి చలపతి డిపో ప్రెసిడెంట్,సీ.ఎస్.రాజు డిపో అసిస్టెంట్ సెక్రటరీ,1డిపో సెక్రటరీ రెడ్డెప్పలతో కలిసి ఆయన పలు సమస్యలపై ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బంది చేత నిర్వహించే విధంగా చర్చలు తీసుకోవాలన్నారు.స్త్రీ శక్తి బస్సులలో జీరో టిక్కెట్లు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా వారికి టిక్కెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని పనిభారాన్ని తగ్గించాలన్నారు.పి.ఆర్.సి కమిటిని నియమించి,ఐ.ఆర్ వెంటనే విడుదల చేయాలని,పెండింగులో వున్న 4 డి.ఏల ఎన్ క్యాష్మెంట్ వెంటనే చెల్లించాలన్నారు.గత మెమోరాండంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.కొత్త బస్సులను కొనుగోలు చేసి,సిబ్బందిని నియమించాలన్నారు.పదవీ విరమణ తర్వాత చనిపోయిన సిబ్బందికి వెంటనే సెటిల్ మెంట్ చేయాలని,ఆర్టీసీ ఉద్యోగులకు గతంలోని వైద్యవిధానాన్ని అమలు పరచాలన్నారు.ఐక్యతను చాటి మన న్యాయపరమైన డిమాండ్లను సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# బ్లడ్ బ్యాంకుల్లో రక్తం కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

## - ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వేంపల్లి భాస్కర్



మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల్లో రక్తం కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వేంపల్లి భాస్కర్ సూచించారు. మదనపల్లిలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకును క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంకులోని రక్త నిల్వలు,రికార్డులను పరిశీలించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని,యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. బ్లడ్ బ్యాంకులు ప్రతి నెల కనీసం 24 రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులు సేకరించిన రక్తంలో 30 శాతం ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులకు అందించాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి పొందిన బ్లడ్ బ్యాంకుల్లో మాత్రమే రక్తదానం చేయాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అక్రమంగా రక్త వ్యాపారం లేదా బ్లీడింగ్ నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రక్తాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజల్లో రక్తదానం అవసరంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

# తన పేరుపై వీలునామా రాసిన ఆస్తిని సోదరుడు విక్రయించేశాడు

## - జిల్లా కలెక్టరుకి బాధితుడు చిన్నప్ప ఫిర్యాదు



మదనపల్లె (ప్రజా సీమ) : తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,గోళ్లపల్లి గ్రామం చిట్టెంరెడ్డిగారిపల్లికి చెందిన తాను తన తల్లిదండ్రులను పోషించినందుకుగాను తండ్రి వి.వెంకటప్ప కొంత ఆస్తిని తన పేరుపైన వీలునామాను రాసి రిజిస్టర్ చేసి ఇవ్వడం జరిగిందని బాధితుడు వి.చిన్నప్ప తెలిపారు. అయితే తాను జీవనోపాధి కోసం తాను తన కుటుంబ సభ్యులు,తల్లి తండ్రులతో కలసి వలస వెళ్లడం జరిగిందని,తాను ఊర్లో లేని సమయంలో తన సోదరుడు వి.సురేంద్ర తనకు చెందిన భూమికి సంబంధించి పాస్ పుస్తకం చేయించుకోని,అ భూమిని వేరే వారికి అమ్ముకోవడం జరిగిందని సోమవారం పిజిఆర్ఎస్ నందు జిల్లా కలెక్టరుకి ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందజేశారు. దీనిపై విచారించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధితుడు చిన్నప్ప మాట్లాడుతూ తాను జీవనోపాధి కోసం మరియు పిల్లలను చదివించుకోవటానికి తల్లిదండ్రులతో కలిసి కడపకు వలస వెళ్లడం జరిగిందన్నారు. తల్లిదండ్రులను పోషించినందుకుగాను తన తండ్రి కొంత ఆస్తిని వీలునామాగా రాసి తనకు 40/బికె 3/2010 మేరకు రిజిస్టర్ చేయించి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ వీలునామా ద్వారా తనకు పలు సర్వే నెంబర్లు నుండి భూమి సంక్రమించడం జరిగిందని వివరించారు. అయితే తన ప్రమేయం లేకుండా తన భూమికి పాస్ చేసుకుని,వేరే వారికి అమ్ముకోవడం జరిగిందని,దీనిపై విచారణ జరిపి తనకు చెందిన భూమి ని తిరిగి తనకే దక్కే విదంగా పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసి,నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. తనకు గాని,తన తల్లితండ్రులకు ఇందులో ఏలాంటి సమాచారం లేకుండా చట్టవిరుద్ధంగా జరిపిన వ్యవహారంలో తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

# గుండ్లూరు లో టిడిపి జెండా రెపరెప



రాజంపేట (ప్రజా సీమ) : రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం రాజంపేట మండలం, గుండ్లూరు గ్రామపంచాయతీ నందు టిడిపి మండల అధ్యక్షుడు రవికుమార్ మరియు అబ్జర్వర్ శివ అధ్యక్షతన టీడీపీ జెండా ను ఆవిష్కరించారు,ఈ కార్యక్రమం నందు గుండ్లూరు యూనిట్ కన్వీనర్ చిన్ని కృష్ణ , సింగిల్ విండో డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్ , టిడిపి గ్రామ అధ్యక్షుడు శివ ప్రసాద్.,ఐటీడీపి మండల ఉపాధ్యక్షులు సాయి రామచంద్ర, బూత్ కన్వీనర్ రవికుమార్,సంగరాజు రాఘవ రాజు ,టిడిపి సీనియర్ నాయకులు వీరయ్య, రెడ్డయ్య చిన్ని, ఈశ్వర్ , మైనార్టీ నాయకులు అబ్దుల్లా, ఇస్మాయిల్, మహమ్మద్ అలీ, మాపీరా టిడిపి నాయకులు సుబ్బరాయుడు, బాబు, ఆనంద్, వినోద్, అశోక్, సుధాకర్, నరసింహులు, చందు,పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గట్టులో హెల్పింగ్ మైండ్స్ 30వ బ్రాంచ్ ఏర్పాటు

## - ఇంఛార్జిగా బాధ్యతలు స్వీకరించిన మంజు

## - శుభాకాంక్షలు తెలిపిన అబూబకర్ సిద్ధిక్





మదనపల్లె (ప్రజా సీమ) : తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,గట్టు వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా సోమవారం హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు జ్యూస్,అరటిపండ్లు మరియు పూల మొక్కలతో హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించింది. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబుబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాలు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో విస్తృతం చేస్తున్నామని 30వ శాఖ అయిన గట్టుకు ఇన్చార్జిగా మంజు బాధ్యతలు స్వీకరిస్తూ రక్తదానం శిబిరం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని,ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారాలని పిలుపునిచ్చారు. తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి





రైల్వే కోడూరు /విజయవాడ (ప్రజా సీమ ): సోమవారం కేంద్ర వైసీపీ పార్టీ కార్యాలయం విజయవాడ తాడేపల్లి లో డిఆర్ యు సిసి సభ్యులు, వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్ ఐ ఆర్, బి ఎల్ ఏ ల నియామకం మీద చర్చించినట్లు రాబోయే రోజుల్లో పార్టీ ని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపినట్లు భరత్ కుమార్ రెడ్డి మీడియా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఆస్తిలో మా వాటాను సోదరుడు అక్రమంగా అనుభవిస్తున్నాడు

## - న్యాయం చేయాలని జిల్లా కలెక్టరుకి బాధితుల ఫిర్యాదు



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె మండలం,చిప్పిలికి చెందిన షాబ్ జానుకు 12మంది సంతానం ఉన్నామని ఆయన కుమారుడు అహ్మద్ బాష అన్నమయ్య జిల్లా కలెక్టరేటులో పిజిఆర్ఎస్ నందు జిల్లా కలెక్టరుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ మా పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తి చిప్పిలిలో సర్వే నెంబర్ 115/1 లో 1.64 ఎకరాలు,రొంపిచెర్ల మండలం బొమ్మయగారిపల్లెలో 4.5 ఎకరాల పొలం ఉందని గుర్తుచేశారు. అయితే జవహర్ బాషా కుటుంబ సభ్యులు అందరిని మోసం చేసి తన పేర పట్టా చేసుకున్నాడని అర్జీ అందజేశామని చెప్పారు. కాగా చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు చిప్పిలిలో సర్వే నెంబర్ 73/2 లో 0.28 సెంట్లు,70/2లో 0.33 సెంట్లు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నష్టపరిహారం చెల్లించడం జరిగిందని,తమకెవ్వరికి తెలియకుండానే మొత్తం జవహర్ బాషానే తీసుకోవడం జరిగిందని ఆరోపించాడు. అంతే కాకుండా తమ అనుమతి లేకుండానే 2.05 ఏకరాల భూమిని అమ్ముకున్నాడని ఆరోపించారు. అందులో తమ కుటుంబంలోని 11 మంది సభ్యులు సంతకాలు లేవని గుర్తు చేశారు. అంతేకాకుండా చిప్పిలలో తండ్రి షాబ్ జాన్ సంపాదించిన ఇంటిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని అనుభవించుచున్నాడని దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. అహ్మద్ బాషా,పర్వీన్,మజహరున్నిషా,మాలీన,షమానలు కలెక్టరుకి అర్జీ సమర్పించిన వారిలో వున్నారు.

# సిఎం ఆలోచన సరైంది కాదు

## - బిడ్డల్ని కనడం సరే! సాకేదవరు? - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఎక్కువ మంది పిల్లల్ని కనండి, మూడో బిడ్డ పుడితే రూ.30 వేలు, నాల్గో బిడ్డ పడితే రూ.40 వేలు అంటూ సిఎం చంద్రబాబు ఆలోచన సరైంది కాదని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా 809 కోట్లు ఉంటే, అందులో భారత దేశ జనాభా 147 కోట్లు ఉందని, మొదటి స్థానంలో ఉందన్నారు. ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకే దిక్కు లేదన్నారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు 50 ఏళ్లకు పెన్షన్ హామీలు అమలు కాలేదన్నారు. సిఎం చంద్రబాబు కుమారునికేమో ఒక బిడ్డ, కానీ ప్రజలేమో ముగ్గురిని, నలుగురిని, ఇంకా ఎక్కువ మందిని కనండి అని పిలువు ఇవ్వడం విడ్డూరమన్నారు. ఈ విషయంపై సిఎం చంద్రబాబు పునరాలోచన చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎన్ సిడి సర్వీస్ ని సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సునిత



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: నాన్ కమ్యునికేబుల్ డిసీజెస్ (ఎన్సిడి) సర్వీస్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సునిత అన్నారు. సోమవారం అంతర్జాతీయ హైపర్ టెన్షన్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సమగ్ర ఎన్సిడి సర్వీసెస్ ని ఆమె ప్రారంభించారు. అనంతరం రక్తపోటుకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డా.సురేష్ బాబు ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎన్సిడి లో భాగంగా ఫిజియోథెరపి వైద్యురాలు డా. దీప, ప్రజలకు సేవలు అందించారు. గైనిక్, పిడియాట్రిక్, ఆర్థో, ఇఎన్టీ, ఆప్తాల్మిక్ తదితర వాటిపై ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డా.సురేష్ బాబు సూచించారు.

# రిటైర్డ్ హెడ్మాస్టర్ మృతి

## నివాళులర్పించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి





రైల్వే కోడూరు (ప్రజా సీమ ) తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం వెంకటరెడ్డి పల్లి కి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ చింతల సుబ్బారెడ్డి అకస్మాత్తుగా మృతి చెందారన్న వార్త తెలుసుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, సర్పంచులు ఆర్వి రమణ , గోపి, ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి, తేజ రెడ్డి,రమణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,లక్ష్మీపతి,పార్టీ నాయకులు హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి కి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# దస్తగిరి నారాయణ తపోవన ఆశ్రమంలో అన్నదానం

## - వండి వడ్డించిన ఉపాధ్యాయినిరాలు లక్ష్మీ ప్రసన్న

చిట్వేలి (ప్రజా సీమ) : అన్నం పరబ్రహ్మ స్వరూపం అది పదిమందికి కడుపు నింపేందుకు ఉపయోగించడం అన్నపూర్ణేశ్వరి, ఆశీర్వాదం అందరిపై ఉంటుందని చిట్వేలి మండల పరిధిలోని ఎన్ ఉప్పరపల్లి, ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ ప్రసన్న, అన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త రాజశేఖర్, కుటుంబ సభ్యులు కలసి నారాయణ తపోవన ఆశ్రమ లోని పెద్దలకు వండివడ్డించారు. స్వయంగా వంట చేసి రుచికరమైన భోజనం దస్తగిరి నారాయణ తపోవన అభయాంజనేయ స్వామి ఆశ్రమం లో పెట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. చిట్వేలి నుండి రాపూర్ కి వెళ్లే తిమ్మాయపాలెం క్రాస్ రోడ్డు వద్ద వెలసిన ఈ ఆశ్రమంలో ప్రతినిత్యం దైవారాధనతో పీఠాధిపతి నాగేశ్వరమ్మ, ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో కైకర్యాలు నిర్వహిస్తున్నారు. అన్నదానం అనంతరం ఉపాధ్యాయుని రాలి కుటుంబాన్ని పీఠాధిపతి నాగేశ్వరమ్మ వారితోపాటు కొందరు పెద్దలు ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి, మాధవి, చంద్రశేఖర్, ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బాబు గారి బాదుడే బాదుడు

## ప్రజలకు వాతలే వాతలు : మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు





రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన వ్యక్తం చేస్తూ పట్టణంలోని వైసీపీ కార్యాలయం నుండి టోల్గేట్ సమీపానగల వైయస్సార్ విగ్రహం వరకు మాజీ శాసనసభ్యులు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఇలాగే అధికారంలో కొనసాగితే భవిష్యత్తులో పేద మధ్య తరగతి సామాన్య ప్రజలందరూ రవాణాకు ఎద్దులు , దున్నపోతులు , ఎద్దుల బండ్ల మీద గాడిదల, మీద తిరిగే పరిస్థితి ఏర్పుడుతందని నిరసిస్తూ వినూత్న పద్ధతిలో ఆటోలను ఎద్దులకు కట్టేసి లాక్కుంటూ వామపక్షాలు మరియు వైసీపీ కార్యకర్తలతో కలిసి,బారి ర్యాలీగా తరలి వచ్చి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పెట్రో ధరలు పెంపు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా ఉన్నాయని , చంద్రబాబు ప్రభుత్వం మరో 'బాదుడే బాదుడు' మొదలుపెట్టిందని మండిపడ్డారు . సూపర్‌సిక్స్ తరహాలో మరో మోసంతో పచ్చి దగా అన్నారు .అధికారంలోకి వస్తే పెట్రో ధరలు తగ్గిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, అన్ని వాగ్దానాల లాగే గాలికొదిలేసిందన్నారు ఒకవైపు సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు లేవని. గత వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన అన్ని పథకాలు రద్దు చేయడమే కాకుండా, ఇప్పుడు ఈ తరహా పెట్రో బాదుడే బాదుడుతో వాహనదారులతో పాటు, ప్రజల నడ్డి విరుస్తోందని రాష్ట్రంలో లీటరు పెట్రోల్ రూ.113.62, లీటర్ డీజిల్ రూ.101.24కు చేరిందని రాష్ట్రంలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ఎక్కువగా ఉండటంతో, దేశం మొత్తం మీద ఇక్కడే పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగాఉన్నాయనిపెరిగిన ధరల వల్ల పెట్రోల్‌పై రోజూ రూ.3.29 కోట్లు, డీజిల్‌పై రూ.6 కోట్లు అధిక భారం రాష్ట్రంలో వాహనదారులపై పడుతుంది.అలా రాష్ట్ర ప్రజలపై నెలవారీ పెట్రోల్‌పై రూ.98.7 కోట్లు, డీజిల్‌పై రూ.180 కోట్ల చొప్పున భారం పడనుంది అని ఎన్నికల ముందు చంద్రబాబు, నారా లోకేష్ 'ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, వాటిపై రాష్ట్రం వేసే పన్నే అందుకు కారణం అని, టీడీపీ అధుకారంలోకి రాగానే పెట్రోల్, డీజిల్‌పై వేసిన పన్నును తగ్గిస్తామని.. దానివల్ల రాష్ట్రంలో అన్ని ధరలు తగ్గుతాయి'.. అని ఎన్నికల ముందు చంద్రబాబు, నారా లోకేష్ ఊదరగొట్టారని అన్నారు. ఇంకా ప్రజలను నమ్మించేందుకు మ్యానిఫెస్టోలో కూడా పెట్టి, ఇక్కడా మాట తప్పారు,ఇప్పుడుపన్ను తగ్గింపుల ఊసే ఎత్తడం లేదన్నారు. చంద్రబాబు కొత్త నాటకానికి తెరలేపుతూ ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు భారీగా పెరిగాయనిప్రజలంతా పొదుపు పాటించేలా అవగాహన కల్పించాలని . పెట్రోల్, డీజిల్ ఆదా చేయాలని తక్కువ దూరాలకు సైకిళ్లను వినియోగించాలని . కార్ పూలింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని . ఉద్యోగులకు వర్క్ ఫ్రంహోం అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని . వారంలో ఒకరోజు నో వెహికల్ డే గా పాటించాలి'..అంటూ చంద్రబాబు నిస్సిగ్గుగా, నిర్లజ్జగా మాట్లాడుతున్నారని కొరముట్ల మండిపడ్డారు. చంద్రబాబు రెండు నాల్కల ధోరణి అనిప్రజలను దగా చేసే విధానం అని మన రాష్ట్రంలో అత్యధికంగా లీటర్ పెట్రోల్‌పై 31 శాతం వ్యాట్‌తో పాటు రూ.4 ఇంకా.. మరో ఒక్క రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌గా వసూలు చేస్తున్నారన్నారు అదే విధంగా లీటర్ డీజిల్‌పై 22.25 శాతం వ్యాట్‌తో పాటు రూ.4 ఇంకా.. మరో రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్ కింద వసూలు చేస్తున్నారని అధికారంలోకి రాగానే, అవన్నీ తగ్గిస్తామని నాడు హామీ ఇచ్చిన చంద్రబాబు,ఆయన కుమారుడు నారా లోకేష్, ఇప్పుడుఒక్క మాటకూడా మాట్లాడడం లేదనిచంద్రబాబుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, ఇతర బాదుడు తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ ఒత్తలూరు సాయికిషోర్ రెడ్డి, ఎంపీపీ సింగమాల భవాని, జడ్పిటిసి రత్నమ్మ, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్టాక్, జడ్పిటిసి రామనాథం, సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, మాదినేని వెంకటరెడ్డి, స్టేట్ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ మందల నాగేంద్ర,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ నందా బాల,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మరియు ఐదు మండలాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# వైసిపిపై పవన్ విమర్శలు హాస్యాస్పదం

## - యువనేత పఠాన్ రహంతుల్లా




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం హాస్యాస్పదం అని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు పఠాన్ రహంతుల్లా అన్నారు. 2019 ఎన్నికల్లో జనసేన అధినేత, డిసిఎం పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఓటమి చవి చూసారని, ఆ ఎన్నికల్లో కేవలం ఆ పార్టీకి ఒక్క సీటు మాత్రమే దక్కిందని ఆ విషయాన్ని గుర్తు చేశారు. 11 సీట్లు వచ్చిన వైసిపి కూడా తనను ప్రశ్నిస్తుందని పవన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అనేక హామిలతో అన్ని పార్టీలతో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తి విఫలం చెందరన్నారు. గతంలో రెండు చోట్ల ఓడిపోయినప్పుడు అప్పటి సిఎం జగన్ మీద ఎంత ఆవేశంతో ఊగిపోయావో మర్చిపోయారా? అంటూ ప్రశ్నించారు. తమ పార్టీకి వచ్చింది 11 సీట్లు అయిన 1 కోటి 40 లక్షల గొంతుకలన్నది పవన్ గుర్తు పెట్టుకోవాలన్నారు. అలాగే ప్రక్క రాష్ట్రం హీరో సిఎం అయితే మనకెందుకు అని, ఊర్లో పెళ్లికి కుక్కల హడావిడి అని మీ అభిమానులకు ఉద్దేశించి చెప్పారు.. మీ అభిమానులు మాత్రం తమరని సిఎంగా చూడాలనుకుంటే మమ్మల్ని కుక్కలతో పోలుస్తావా నీకో దండం అంటున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు ప్రజల తరుపున ప్రశ్నిస్తునే ఉంటామని లేదంటే తమిళనాడు ఎన్నికల తరహా కూటమి ప్రభుత్వం గాలిలో కలిసి పోవడం ఖాయం అని అభిప్రాయపడ్డారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించొద్దు

## - అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి సూచనలు



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సోమ వారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించరాదని,బాధితులకు చట్ట పరిధిలో తక్షణమే న్యాయం చేసి ఆ నివేదికలను జిల్లా కార్యాలయానికి పంపాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. వృద్ధులు,వికలాంగులు,మహిళల ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రానికి రాలేని ప్రజలు తమ పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్లు,సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. వాటిని సైతం ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలుగానే పరిగణించి సకాలంలో పూర్తి న్యాయం చేస్తామని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి ఇద్దరు దివ్యాంగులు రాగా అదనపు ఎస్పీ వారి వద్దకే వెళ్లి పిర్యాదులు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. వారి ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించాలని పీలేరు సిఐని,మొలకల చెరువు సిఐని ఆదేశించారు.

# సామాజిక చైతన్యానికి ప్రతీక క్రీ.శే.వీర్ల గోపాలకృష్ణమూర్తి

## –బీసీ మండల్ సేన అధ్యక్షులు డాక్టర్ అలా వెంకటేశ్వర్లు

గుడివాడ, (ప్రజా సీమ): సామాజిక నిబద్ధత, కుటుంబ విలువలు, ప్రజాసేవ భావన కు ప్రతీకగా ఉన్నత విలువలతో జీవనం కొనసాగించిన వీర్ల గోపాల కృష్ణమూర్తి స్ఫూర్తి దాయకులని బీసీ మండల్ సేన అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. విశ్రాంతి ఐఏఎస్ అధికారిణి బి ఉదయలక్ష్మి, గుంటూరు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వీర్ల జ్యోతి బోస్ తండ్రి, విశ్రాంతి ఐపిఎస్ అధికారి బి రమణ కుమార్, సీనియర్ న్యాయమూర్తి "దివంగత" కొలుసు ప్రసాద్ ల మామ అయినా దివంగత వీర్ల గోపాలకృష్ణమూర్తి "సంస్మరణ సభ" పెదపారుపూడి మండలం వింజరంపాడు గ్రామంలో అధ్యంతం భావోద్వేగ భరితంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అధికారులు,అనధికారులు, బి.సి.,యాదవ సంఘాల నాయకులు పాల్గొని దివంగత వీర్ల గోపాల కృష్ణా మూర్తి చిత్రపటానికి పుష్పాంజలి , ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలా మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి కట్టుబడి పని చేసే వ్యక్తుల స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకమవుతుందన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ


# రాజంపేట మన్నూరులో భారీ అగ్నిప్రమాదం..!





రాజంపేట (ప్రజా సీమ): రాజంపేట మండలం మన్నూరు వద్ద సోమవారం తోటా కల్యాణ మంటపం ఎదురుగాఉన్న మసీద్ కాంప్లెక్స్లోరెండు దుకాణాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. పెయింట్ షాప్ దుకాణంలో మరమ్మతుల కోసం వెల్డింగ్ చేస్తుండగా మంటలు చెలరేగటంతో ఘటన జరిగినట్లు సమాచారం. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో బయటికి పరుగులు తీసిన దుకాణదారులు. మంటల్లో దాదాపు రూ.40లక్షల మేరఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు వాపోతున్నారు.

ఘటన స్థలానికి సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారంచెల్లించి ఆదుకోవాలని బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

## - చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట(ప్రజా సీమ) రాజంపేట పట్టణ పరిధిలోని పెయింట్ షాప్ - ఎలక్ట్రికల్ షాప్ అగ్ని ప్రమాదంపై రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆరా తీసి, అగ్ని ప్రమాదం జరిగిన షాపులను పరిశీలించారు. దాదాపు 30 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు చమర్తికి వివరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని జగన్ మోహన్ రాజు భరోసా ఇచ్చారు. మానవ తప్పిదమా లేకా షార్ట్ సర్క్యూట్ జరిగిందా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందనీ,అన్ని దర్యాప్తు చేసిన తర్వాత అన్ని విధాల ఆదుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ ముఖ్య నాయకులు /స్థానిక నాయకులు/ తదితరులు పాల్గొన్నారు.

# 47 ఏళ్ల తర్వాత తిప్పాయపల్లెలో గంగమ్మ జాతరకు అంకురార్పణ

## సాంప్రదాయ ఘనంగా జరిగిన వైభవోత్సవం



పుల్లంపేట (ప్రజా సీమ): తిరుపతి జిల్లా కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం తిప్పాయపల్లె గ్రామంలో 47 సంవత్సరాల తర్వాత శ్రీ శ్రీ గంగమ్మ జాతర అంకురార్పణ కార్యక్రమం సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.మిట్టా వెంకట గారి రామచంద్రారెడ్డి ఇంటి నుంచి పలకలు, కొమ్ము వాయిద్యాలతో సాంప్రదాయ రీతిని పాటిస్తూ దున్నపోతును పట్టడానికి అవసరమైన మోకులు, పూలమాలలతో సాంగెమును తీసుకొని నడివీధి గంగమ్మ తల్లి వద్దకు తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా చాకలి వారు పూజలు నిర్వహించగా, ఆసాదులు దున్నపోతుకు పసుపు-కుంకుమ, నూతన వస్త్రం, వేపమండల దండం, పూలదండలు వేశారు. మిట్టా వెంకట గారి రామచంద్రారెడ్డి పోతుకు టెంకాయ కొట్టారు. పోతును డప్పు వాయిద్యాలతో గంగమ్మ ఆలయం చుట్టూ తిప్పి, వివిధ వీధుల గుండా తీసుకెళ్లి సాంప్రదాయాన్ని పూర్తి చేశారు. చాకలి వారి ఇంటి, నాయనోరి బసయ్య నాయుడు ఇంటి, రెడ్డి వారి ఇంటి, బాలబ్బాయి గెవిని, యంగాయగారి బసిరెడ్డి ఇంటి, రాములు గుడి వద్ద బాలగుర్రప్ప స్వామి ఆలయం వైపు చూపించి, చివరగా హరిజనవాడలో వేపచెట్టు కింద కట్టివేయడంతో మొదటి రోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.47 సంవత్సరాల తర్వాత గంగమ్మ జాతర ఇంత ఘనంగా జరగడంపై గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం

పెనమలూరు, (ప్రజా సీమ):యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లోని దుబాయ్లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్, బోడె హేమ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రవాస తెలుగు అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన తెదేపా అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిందని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో తెలుగు ప్రజలకు అండగా నిలుస్తూ అభివృద్ధి దిశగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిపై రాజకీయంగా ఇబ్బందులు సృష్టించే ప్రయత్నాలు జరిగిన సమయంలో విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు చూపిన ప్రేమ, మద్దతు, అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమని అన్నారు. నేటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలతో పాటు ప్రవాస ఆంధ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని స్పష్టం చేశారు. భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్నామని చెప్పారు. విదేశాల్లో ఉన్న తెలుగు కుటుంబాల తల్లిదండ్రులు, వారి ఆస్తులకు కూటమి ప్రభుత్వం పూర్తి రక్షణగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. తమను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఘనంగా సత్కరించిన ఎన్నారై తెలుగుదేశం పార్టీ ప్రతినిధులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు మహానాడు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దుబాయ్ చేరుకున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, బోడె హేమలకు దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎన్నారై తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు ఆత్మీయ స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేస్తూ ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ప్రతిష్టను పెంచుతూ తెలుగు రాష్ట్రాల గౌరవాన్ని నిలబెట్టడం ద్వారా ఎన్టీఆర్కు నిజమైన నివాళి అర్పిస్తున్నామని పేర్కొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ సంస్థ సహకారంతో కొనుగోలు చేయాలి

## - ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల డిమాండ్

## - జిల్లా కలెక్టరుకి వినతిపత్రం సమర్పించిన నాయకులు



మదనపల్లె (ప్రజా సీమ) : ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సంస్థ సహకారంతో కొనుగోలు చేయాలని, కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీసు కలెక్టరుకి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా చైర్మన్ చైర్మన్ పివీ బయ్యారెడ్డి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వి రమణ,జిల్లా కార్యదర్శి బి.సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బంది చేత నిర్వహించే విధంగా చర్చలు తీసుకోవాలన్నారు.స్త్రీ శక్తి బస్సులలో జీరో టిక్కెట్లు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా వారికి టిక్కెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని పనిభారాన్ని తగ్గించాలన్నారు.పి.ఆర్.సి కమిటిని నియమించి,ఐ.ఆర్ వెంటనే విడుదల చేయాలని,పెండింగులో వున్న 4 డి.ఏల ఎన్ క్యాష్మెంట్ వెంటనే చెల్లించాలన్నారు.గత మెమోరాండంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.కొత్త బస్సులను కొనుగోలు చేసి,సిబ్బందిని నియమించాలన్నారు.పదవీ విరమణ తర్వాత చనిపోయిన సిబ్బందికి వెంటనే సెటిల్ మెంట్ చేయాలని,ఆర్టీసీ ఉద్యోగులకు గతంలోని వైద్యవిధానాన్ని అమలు పరచాలన్నారు.ఉద్యోగాలంతా ఐకమత్యంతో ముందుకు సాగి న్యాయపరమైన డిమాండ్లను సాధించుకుందామని వారు పిలుపునిచ్చారు.ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ఎంప్లాయిస్ యూనియన్ అలుపెరుగని పోరాటం చేస్తోందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి వన్ డిపో ప్రెసిడెంట్ కె.శివయ్య,మదనపల్లి టు డిపో ప్రెసిడెంట్ పూల శ్రీనివాసులు,మదనపల్లి రెండవ డిపో గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు హుస్సేన్, బావాజాన్,మదనపల్లి వన్ డిపో కార్యదర్శి రాజశేఖర్,మెయింటెనెన్స్ కమిటీ మెంబర్ ఎస్.జాఫర్ వలి,పీలేరు నుండి జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాసులు,మదనపల్లి వన్ అండ్ టు డిపో కమిటీ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయాలలో పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత ప్రజాదరణ

## - వైసీపి నేత నాగార్జున నాయుడు ప్రశంసలు

## - ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి,నిస్సార్ అహ్మద్ రాక మాకెంతో సంతోషం





మదనపల్లె : మండలంలోని కొత్తపల్లి వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నాగార్జున నాయుడు ఆహ్వానం మేరకు వారి నివాసానికి తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఎస్.నిస్సార్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై కుటుంబ సభ్యులని ఆత్మీయంగా పలకరించారు. ఇందులో భాగంగా వారిని నాగార్జున నాయుడు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తల సంక్షేమానికి పెద్దిరెడ్డి కుటుంబం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని, మారుమూల ప్రాంతాలకు సైతం మౌలిక సదుపాయాలు కల్పించారని కొనియాడారు.అదేవిధంగా మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నారని,నాయకులు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తున్నారని కితాబునిచ్చారు.వారి సారథ్యంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంకిశెట్టిపల్లె శరత్ రెడ్డి,జన్నె శేషాచలపతి నాయుడు,హర్షవర్ధన్ రెడ్డి దండాల రవిచంద్ర రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,నరసింహులు నాయుడు,సుగుణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడి కుటుంబానికి రూ.50 వేలు సహాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం : మే19 : ఇటీవల మృతి చెందిన స్థానిక 32వ వార్డు కడకట్లకు చెందిన జనసైనికుడు యేసు కుటుంబానికి శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, రూ.50 వేలను తన వ్యక్తిగత ఆర్థిక సహకారం అందించారు. స్థానిక జనసేన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమం లో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ చేతుల మీదుగా ఈ సొమ్ము ను జన సైనికుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరికి ఆపద వచ్చినా పెద్ద మనసుతో ఆదుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ గొప్ప ఔదార్యం కలిగిన వ్యక్తి అని అన్నారు. పార్టీ కార్యకర్తలను సొంత బిడ్డలు గా భావించి యోగక్షేమాలు చూస్తున్న శ్రీనివాస్ అభినందనీయులని అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ పార్టీ కోసం, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న జనసేన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి పాలూరు వెంకటేశ్వరరావు,, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్ల బాబి, మద్దాల మణికుమార్, అయినం బాలకృష్ణ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
మంగళవారం 19-5-2026 

# ఆరోగ్యం

## నేరేడు పండ్లు తిన్న వెంటనే ఇవి అస్సలు తీసుకోకూడదు..విషంతో సమానమే!



సమ్మర్ లో మామిడికాయలతో పాటుగా లభించే మరో ఆరోగయకరమైన పండు నేరుడుకాయ. దీనిని ఇండియన్ బ్లాక్ బెర్రీ అని కూడా పిలుస్తుంటారు. నేరేడు పండు.. తీపి,పులుపు, కొద్దిగా వగరు యరుచుల సమ్మేళనంతో ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తుంది. ఇది కేవలం రుచికి మాత్రమే కాకుండా అనేక ఔషధ గుణాలకు కూడా ప్రిసిద్ధి చెందింది. నేరేడు పండులో పొటాషియం, విటమిన్ సీ, మెగ్నీషియం, కాల్సియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి ఎన్నో పోషకాలు ఉంటాయి. కాబట్టి ఈ పండు తినడం ద్వారా మన ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది.

అయితే నేరేడు పండు తిన్న వెంటనే కొన్ని ఆహారపదార్థాల జోలికి వెళ్లకూడదు. నేరేడు పండు ఆరోగ్యానికి చాలా మంచిది అయినప్పటికీ కొన్ని ఆహార పదార్థాలను దానితో కలిపి లేదా తిన్న వెంటనే తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలా చేయడం వల్ల జీర్ణ సమస్యలు లేదా ఇతర అనారోగ్యాలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి నేరేడు పండు తిన్న వెంటనే తీసుకోకూడని ఆహారాలు ఏంటో ఇక్కడ చూడండి. పాలు,పాల ఉత్పత్తులు నేరేడు పండ్లు తిన్న వెంటనే పాలు,టీ వంటి అస్సలు తీసుకోకూడదు. నేరేడు పండులో ఉండే ఆమ్ల గుణాలు పాలతో కలిసినప్పుడు విరుద్ధంగా పనిచేస్తాయి. ఇది జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుంది..దీనివల్ల గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం,కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి నేరేడు పండు తిన్న తర్వాత కనీసం అరగంట నుండి ఒక గంట సమయం ఆగి పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకోవడం మంచిది. చాలామందికి తెలియని రహస్యం చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే నేరేడు పండు తిన్న వెంటనే నీళ్లు కూడా తాగకూడదు. నేరేడు పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం పడి విరేచనాలు లేదా అజీర్ణం వంటి సమస్యలు రావచ్చని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి నేరేడు పండు తిన్న తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు నీళ్లు తాగకుండా ఉండటం మంచిది.

ఖాళీ కడుపుతో తినకూడదు నేరేడు పండులో టానిక్ ఆమ్లం, ఆక్సాలిక్ ఆమ్లం వంటివి ఉండటం వల్ల ఖాళీ కడుపుతో తింటే కడుపులో గ్యాస్,అసిడిటీ, మంట లేదా వికారం, వాంతులు వంటి సమస్యలు రావచ్చు. ఉదయం అల్పాహారం తర్వాత లేదా భోజనం చేసిన కొన్ని గంటల తర్వాత నేరేడు పండ్లను తినడం మంచిది.

స్పైసీ ఫుడ్స్ నేరేడు పండ్లు తిన్న తర్వాత స్పైసీ ఫుడ్స్ అంటే కారం ఎక్కువగా ఉండే ఆహారాలు లేదా చిప్స్ వంటి జంక్ ఫుడ్ అస్సలు తీసుకోకూడదు. పొరపాటున తీసుకున్నారంటే అది విషంతో సమనమే. ఊరగాయలు నేరేడు పండ్లు తిన్న తర్వాత ఊరగాయలను తినడం మంచిది కాదు. ఊరగాయలలో సాధారణంగా ఎక్కువ నూనె, మసాలాలు, ఆమ్లాలు వెనిగర్ వంటివి ఉంటాయి. ఇవి నేరేడు పండుతో కలిసినప్పుడు కడుపులో గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను పెంచుతాయి. కాబట్టి నేరేడు పండ్లు తిన్న తర్వాత ఊరగాయలు తినాలనుకుంటే కనీసం ఒక గంట పాటు వేచి ఉండాలి.

## రోటీ,చపాతీల్లోకి అమోఘం..ధాభా స్టైల్ లో లసూని పాలక్ కర్రీ






లసూని పాలక్ కర్రీ అనేది భారతీయ వంటకాల్లో ఒక ప్రసిద్ధ వంటకం. ముఖ్యంగా నార్త్ ఇండయాలో ఇది చాలా ప్రాచుర్యం పొందింది. లసూని అంటే వెల్లుల్లి అని అర్థం,పాలక్ అంటే పాలకూర అని అర్థం. ఈ కర్రీలో వెల్లుల్లి రుచి డామినేట్ చేస్తుంది. పాలకూరతో కలిపి ఇది చాలా రుచికరంగా, పోషకభరితంగా ఉంటుంది. ఇది సాధారణంగా రోటీ, నాన్, పరాఠా లేదా అన్నంతో కలిపి తింటారు. ధాభా స్టైల్ లో లసూని పాలక్ ని మీ ఇంట్లోనే సులభంగా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

లసూని పాలక్ కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు -పాలకూర -వెల్లుల్లి -ఉల్లిపాయ -పచ్చిమిర్చి -అల్లంవెల్లుల్లి పేస్ట్ -నూనె/నెయ్యి -జీలకర్ర -ఇంగువ -పసుపు -కారం -ధనియాల పొడి -గరం మసాలా -ఉప్పు -వేయించిన జీలకర్ర పొడి

తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద గిన్నె లేదా పెద్ద బౌల్ పెట్టి అందులో కొన్ని నీళ్లు పోసి అందులోనే కొద్దిగా ఉప్పు, 1 టీస్పూన్ చక్కెర,చిటికెడు వంట సోడా వేసి మరిగించాలి. -నీళ్లు మరిగిన తర్వాత అందులో రెండు కట్టల పాలకూరను కాడలతో సహా వేసుకోవాలి. ఇందులోనే 4 పచ్చిమిరపకాయలను కట్ చేయకుండానే వేసి 10 నిమిషాల పాటు ఉడకనివ్వాలి. -తర్వాత స్టవ్ ఆపి పాలకూరను తీసి చల్ల నీళ్లల్లో వేసి చల్లారిన తర్వాత దాన్ని మిక్సీ గిన్నెలో వేసి అందులోన కొన్ని నీళ్లు పోసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి అందులో పావు కప్పు ఆయిల్ పోసి వేడి చెయ్యాలి. ఆయిల్ వేడయ్యాక అందులో రెండు ఎండుమిర్చి ముక్కలు,అరటీస్పూన్ జీలకర్ర వేసి వేపండి. -జీలకర్ర చిట్లిన తర్వాత అందులో రెండు చిటికెళ్ల ఇంగువ వేసి వేపండి. తర్వాత ఇందులో 2 టేబుల్ స్పూన్ల వెల్లుల్లి తరుగు వేసి లేత బంగారు రంగువచ్చే దాకా వేపుకోవాలి. -తర్వాత అందులో 1 ఉల్లిపాయ సన్నని తరుగు వేసి వేపుకోవాలి. ఉల్లి ఎరుపెక్కుతున్న సమయంలో అందులో 1 టేబుల్ స్పూన్ ఫ్రెష్ అల్లంవెల్లుల్లి పేస్ట్ వేపి వేపుకోవాలి. -తర్వాత అందులో 1 టేబుల్ స్పూన్ శెనగపిండి వేసిఓ పొంగు రానివ్వాలి. తర్వాత ఇందులో అరటేబుల్ స్పూన్ వేయించిన జీలకర్ర పొడి, అర టేబుల్ స్పూన్ ధనియా పొడి, పావు టీస్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు, అర టేబుల్ స్పూన్ కారం వేసి వేయించుకోండి. -తర్వాత అందులో గ్రైండ్ చేసకున్న పాలక్ పేస్ట్ ని వేసి కలపాలి. -కావాలనుకుంటే ఇప్పుడు పాలక్ లో కొంచెం నీళ్లుపోసి అడ్జెస్ట్ చేసుకోవచ్చు. -పాలక్ లో నుంచి ఆయిల్ పైకి తేలేదాకా మధ్యమధ్యలో కలుపుతూ ఉడికించుకోవాలి. -ఆయిల్ పైకి తేలుతున్నప్పుడు అందులో కొద్దిగా గరం మసాలా, కొద్దిగా కొత్తిమీర తరుగు, 1 టేబుల్ స్పూన్ నలిపిన కసూరీ మేథ వేపి కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. -ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి 1 ఎండుమిర్చి ముక్కలు.1 టేబుల్ స్పూన్ల వెల్లుల్లి తరుగు, కొద్దిగా జీలకర్ర వేసి వేయించి దీన్ని పాలక్ కర్రీలో వేసి కలపండి. అంతే లసూని పాలక్ కర్రీ రెడీ.

## మిగిలిపోయిన అన్నంతో మంచూరియా



మిగిలిపోయిన అన్నంతో చాలామంది పులిహెూర,గారెలు, టమాటో రైస్ వంటివి తయారుచేస్తుంటారు. మరికొందరు అయితే మిగిలిపోయిన అన్నం ఏం తింటాంలే అని పడేస్తుంటారు కూడా. అయితే మిగిలిపోయిన అన్నంతో టేస్టీ మంచూరియా చేసుకోవచ్చని మీకు తెలుసా? అది కూడా రెస్టారెంట్ లో తినే మంచూరియా కన్నా ఇంకా టేస్టీగా ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకోవచ్చు. దీనికి ఎక్కువ సమయం కూడా పట్టదు. మిగిలిపోయిన అన్నంతో టేస్టీ మంచూరియా తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

తయారీకి కావాల్సిన పదార్థాలు -మిగిలిపోయిన అన్నం -కారం -ఉప్పు -జీలకర్ర పొడి -ధనియాల పొడి -నిమ్మరసం -మొక్కజొన్న పిండి -మైదాపిండి -క్యాప్సికమ్ -క్యారెట్ -ఆయిల్ -ఉల్లిపాయ -వెల్లుల్లి -పచ్చిమిర్చి -టమాటో -టమాటో కెచప్ -చాట్ మసాలా -గరం మసాలా

తయారీ విధానం -ముందుగా ఓ కప్పు మిగిలిపోయిన అన్నాన్ని మిక్సీ జార్ లో వేసి నీళ్లు పోయకుండానే మెత్తగా గ్రైండ్ చేసుకోండి.

-ఇప్పుడు ఓ పెద్ద బౌల్ తీసుకొని అందులో ఈ గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయండి. ఇందులోనే 1 క్యాప్సిక్సమ్ సన్నని తరుగు, 1 క్యారెట్ తరుగు, సన్నగా కట్ చేసిన 2 పచ్చిమిరపకాయల ముక్కలు, 1 ఉల్లిపాయ తరుగు వేసి కలపండి. -ఇప్పుడు అందులోనే అరకప్పు మైదాపిండి, 2 స్పూన్ల మొక్కజొన్న పిండి లేదా కార్న్ ఫ్లోర్, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ కారం, పావు స్పూన్ జీలకర్ర పొడి, అర స్పూన్ ధనియాల పొడి, అరచెక్క నిమ్మరసం వేసి అన్నీ కలిసేలా బాగా కలుపుకోండి. -తర్వాత చేతులకు కొంచెం ఆయిల్ రాసుకోండి. కలిపిన మిశ్రమాన్ని కొంచెం కొంచెంగా చేతుల్లోకి తీసుకొని మీకు నచ్చిన సైజులో మంచూరిన్ బౌల్స్ లా చేసుకొని ఓ ప్లేట్ లో పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి అందులో డీప్ ఫ్రై చేయడానికి తగింత ఆయిల్ పోసి వేడి చెయ్యండి. -ఆయిల్ బాగా వేడయ్యాక రెడీ చేసి పెట్టుకున్న మంచూరియన్ బౌల్స్ ని ఒక్కొక్కటిగా ఇందులో వేయండి. ఈ సమయంలో మంటను మీడియంలో ఉంచడం ముఖ్యం.

-గరిటతో నెమ్మదిగా వాటిని కదుపుతూ 10-15 నిమిషాలు మీడియం మంటమీద ఫ్రై చేసుకోవాలి. బంగారు రంగు వచ్చేదాకా ఫ్రై చేశాక వాటిని ఆయిల్ లో నుంచి తీసి ఓ ప్లేట్ లో పెట్టుకోవాలి. -ఇప్పుడు సాసింగ్ కోసం స్టవ్ మీద మరో పన్ లేదా అదే పాన్ పెట్టి 1 టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చెయ్యాలి. ఆయిల్ వేడయ్యాక అందులో సన్నగా కట్ చేసిన 5 వెల్లుల్లి రెబ్బలు, సన్నగా కట్ చేసిన 1 పచ్చిమిర్చి, 1 ఉల్లిపాయ సన్నని ముక్కలు వేసి కలర్ మారేదాకా ఫ్రై చేశాక అందులోనే 1 క్యారెట్ తరుము, 1 క్యాప్సికమ్ సన్నని ముక్కలు వేసి మధ్య మధ్యలో కలుపుతూ బాగా ఫ్రై చేసుకోండి. -తర్వాత అందులో సన్నగా కట్ చేసిన 1 టమాటో ముక్కలు వేసి 2 నిమిసాలు వేయించి ఇందులో అర స్పూన్ ఉప్పు, అర స్పూన్ కారం, అర స్పూన్ గరం మసాలా, అర స్పూన్ చాట్ మసాలా వేసి బాగా ఫ్రై చేశాక ఇందులో 4 స్పూన్ల టమాటో కెచప్ వేసి కలపండి. -1 నిమిషం తర్వాత అందులో వేయించిన మంచూరియా బాల్స్ వేసి 2 నిమిషాలు తక్కువమంట మీద కలుపుతూ ఫ్రై చేసుకొని స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే వేడి వేడి మంచూరియా రెడీ.

### పిల్లల్లో తెలివితేటలు,పెద్దల్లో

## నొప్పులు మాయం చేసే లడ్డు



డ్రై ఫ్రూట్ లడ్డు తయారీకి కావాల్సిన పదార్థాలు -బాదంపప్పు -జీడిపప్పు -ఎండుద్రాక్ష -గుమ్మడివిత్తనాలు -పుచ్చకాయ విత్తనాలు -గసగసాలు -యాలకల పొడి -ఖర్జూరం -పిస్తాపప్పు -ఎండుకొబ్బరి తురుము -నెయ్యి.

డ్రై ఫ్రూట్ లడ్డు తయారీ విధానం -ముందుగా ఓ ప్లేట్ లో అరకప్పు బాదంపప్పు(75గ్రా), అర కప్పు జీడిపప్పు, అరకప్పు ఎండుద్రాక్ష, అరకప్పు పిస్తా తీసుకోండి. వీటన్నింటిని చిన్న చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి పోసి వేడి చేశాక ఇందులో కట్ చేసిన బాదంముక్కలు వేసి 2 నిమిషాలు కలుపుతూ వేయించుకున్నాక కట్ చేసిన జీడిపప్పు ముక్కలు వేసి మరో 2 నిమిషాలు కలుపుతూ వేయించిన తర్వాత ఇందులోనే కట్ చేసిన పిస్తాపప్పు ముక్కలు,ఎండుద్రాక్ష ముక్కలు,పావుకప్పు గుమ్మడి విత్తనాలు, 50 గ్రాముల పుచ్చ విత్తనాలు వేసి 3 నిమిషాలు కలుపుతూ వేయించుకోవాలి.

-ఇప్పుడు అందులో అరకప్పు ఎండుకొబ్బరి తురుము వేసి మరో 2 నిమిషాలు కలుపుతూ వేయించుకోవాలి. -తర్వాత అందులో 1 టేబుల్ స్పూన్ గసగసాలు వేసి 1నిమిషం కలుపుతూ వేయించాక స్టవ్ ఆఫ్ చేసేయాలి. ఇప్పుడు పాన్ లోని మిశ్రమం మొత్తాన్ని ఓ పెద్ద ప్లేట్ లో వేసుకోండి. -ఇప్పుడు 250 గ్రాముల కర్జూరం పళ్లు తీసుకొని వాటిలోని గింజలు తీసేసి కర్జూరాన్ని మిక్సీ గిన్నెలో వేసి పల్స్ మోడ్ లో తిప్పుతూ మెత్తగా గ్రైండ్ చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి వేడి చేసి ఇందులో గ్రైండ్ చేసిన ఖర్జూరపండ్ల పేస్ట్ వేసి తక్కువమంటమీద 2 నిమిషాలు వత్తినట్లు చేస్తూ వేయించాక స్టవ్ ఆఫ్ చేసేసి ఇందులో పక్కన ప్లేట్ లో ఉంచిన వేయించిన డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని వేసి మెత్తం బాగా కలపాలి. ఇందులోనే అర టీస్పూన్ యాలకల పొడి యాలకల పొడి వేసి కలుపుకోండి. -ఇప్పుడు ఆ మిశ్రమాన్ని కొంచెం కొంచెంగా చేతుల్లోకి తీసుకొని లడ్డూల్లా ఒత్తుకోవాలి. అంతే టేస్టీ అండ్ హెల్తీ డ్రై ఫ్రూట్ లడ్డు రెడీ.

# సినిమా న్యూస్



## ప్రొఫైల్ కోసం పర్ఫెక్ట్ లుక్.. ఆకట్టుకుంటున్న శోభిత!



సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలు పంచుకునే ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడమే కాదు.. ఫాలోవర్స్ ను కూడా పెంచుతున్నాయి. అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు చాలా అందంగా, ట్రెడిషనల్ గా ముస్తాబయ్యి ఆకట్టుకుంటుంటే .. మరికొంతమంది గ్లామర్ డోస్ పెంచేసి సెగలు పుట్టిస్తున్నారు. ఇంకొంతమంది లేడీ బాస్ గెటప్లో మైమరపింప చేస్తున్నారు అనడంలో సందేహం లేదు. అలాంటి వారిలో అక్కినేని కోడలు శోభిత ధూళిపాల కూడా ఒకరు . అటు సంప్రదాయానికైనా ఇటు ఫ్యాషన్ సెన్స్ కైనా కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఈ ముద్దుగుమ్మ ..తాజాగా ప్రొఫైల్ కోసం పర్ఫెక్ట్ లుక్ లో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు.

తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఆ ఫోటోల కింద లింక్డ్ ఇన్ ప్రొఫైల్ కోసం అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ఇక ఈ ఫోటోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో నెటిజన్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. లింక్డ్ ఇన్ ప్రొఫైల్ కోసం శోభిత ధూళిపాల చాలా అందంగా ముస్తాబయింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక ఇందులో నేవీ బ్లూ షూట్ ధరించి జుట్టును క్రాప్ చేసి చాలా స్టైలిష్ గా కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఇక మెడను సింపుల్ నెక్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసిన శోభిత స్టైలిష్ ఫోజులు ప్రేక్షకులను మెస్మరైజ్ చేసాయి. మొత్తానికైతే లింక్డ్ ఇన్ లో పెట్టడానికి ఈ ఫోటోలు షేర్ చేశాను అంటూ శోభిత చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

శోభిత విషయానికి వస్తే.. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఈమె విశాఖపట్నంలో లిటిల్ ఏంజెల్ స్కూల్, విశాఖ వ్యాలీ స్కూల్లో తన విద్యాభ్యాసం పూర్తి చేసింది. ముంబై యూనివర్సిటీ హెచ్ ఆర్ కాలేజ్ లో కామర్స్ అండ్ ఎకనామిక్స్ పూర్తి చేసిన ఈమె భరతనాట్యం, కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలలో శిక్షణ కూడా పొందింది. ఇండస్ట్రీలోకి రాకముందు మోడల్ గా కెరియర్ ను ఆరంభించిన శోభిత.. 2013 మిస్ ఇండియా అందాల పోటీలో పాల్గొని రెండవ స్థానంలో నిలిచింది. అలాగే 2013లో జరిగిన మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీలలో ఇండియా తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకట్టుకుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా పాపులారిటీ సొంతం చేసుకున్న శోభిత తొలిసారి అడివి శేష్ హీరోగా, మహేష్ బాబు నిర్మించిన మేజర్ సినిమాలో కీలకమైన పాత్ర పోషించి, తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. 2016లో అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన రామన్ రాఘవ్ 2.0 లో తొలిసారి తెరపై కనిపించింది. బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. అక్కినేని నాగచైతన్య తో ప్రేమలో పడి సౌత్ లో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా నాగచైతన్యతో నిశ్చితార్థం జరిగిన తర్వాత ..టాలీవుడ్ లోనే కాదు ఇండియాలోనే అత్యంత ప్రజాదారణ పొందిన నటీమణిగా పేరు సొంతం చేసుకుంది..

## రామ్ పోతినేని.. రిస్క్ ను ఈజీగా డీల్ చేస్తారా?

టాలీవుడ్ హీరోలు దర్శకులుగా మారడం కొత్త విషయం కాదు. కానీ ఆ జర్నీలో అందరికీ విజయం దక్కిందా? అంటే సమాధానం మాత్రం మిక్స్ డ్ గానే కనిపిస్తుంది. ఇప్పుడు అదే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. కారణం ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారడం. తన నెక్స్ట్ మూవీతో మెగాఫోన్ పట్టబోతున్నట్లు ప్రకటించిన రామ్.. నటుడిగా మాత్రమే కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను చేపట్టడం ఆసక్తికర చర్చకు దారితీసింది. ఇప్పటికే చాలా మంది తెలుగు హీరోలు.. డైరక్షన్ పై ఇంట్రెస్ట్ చూపించారు. కొందరు తమ ఆలోచనలను తెరపైకి తీసుకురావాలని ప్రయత్నిస్తే, మరికొందరు తమ కెరీర్ కు కొత్త దిశ ఇవ్వాలనే ఉద్దేశంతో దర్శకత్వంవైపు అడుగులు వేశారు. అయితే నటుడిగా సక్సెస్ అయినంత సులభంగా దర్శకుడిగా నిలబడటం అంత ఈజీ కాదని గత అనుభవాలు చెబుతున్నాయి. దర్శకత్వం అంటే కేవలం కథ చెప్పడం మాత్రమే కాదు. ఒకేసారి కథ, స్క్రీన్ ప్లే, నటీనటుల పనితీరు, టెక్నికల్ టీమ్, బడ్జెట్, షూటింగ్ ప్లానింగ్ వంటి అనేక అంశాలు ప్లాన్ చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తే బాధ్యత మరింత పెరుగుతుంది. కెమెరా ముందు పాత్రలో పూర్తిగా మునిగిపోవాలి. అదే సమయంలో కెమెరా వెనుక ప్రతి ఫ్రేమ్ పర్యవేక్షించాలి. ఆ బ్యాలెన్స్ చేయలేక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు రామ్ కూడా ఇలాంటి సవాల్ ముందు నిలిచారు. ఆయన కొత్త చిత్రం =ర్యాపో23 స్టైలిష్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కనుంది. వీర పాత్రలో రామ్ కనిపించనుండగా.. ది స్టోరీ ఆఫ్ ఎ లోన్ వుల్ఫ్ అనే క్యాప్షన్ క్యూరియాసిటీ పెంచుతోంది. అయితే ఆ ప్రాజెక్ట్ లో రామ్ తీసుకున్న బాధ్యతలు మాత్రం నార్మల్

షూటింగ్ ప్రారంభించి డిసెంబర్ లోనే సినిమాను విడుదల చేయాలని ప్రకటించారు. అంటే చాలా వేగంగా షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవైపు నటన, మరోవైపు దర్శకత్వం.. రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ క్వాలిటీ కాంప్రమైజ్ కాకుండా చూడడం పెద్ద బాధ్యతే. మరోవైపు రామ్ కు ఒక భారీ హిట్ కూడా చాలా అవసరం. గత కొన్ని సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో నెక్స్ట్ మూవీ ఆయనకు కీలకంగా మారింది. అందుకే ప్రాజెక్టుపై అందరి దృష్టి పడింది. రామ్ లో ఉన్న ఎనర్జీ, డాన్స్, యాక్షన్, రైటింగ్ గురించి ఇప్పటికే ప్రేక్షకులకు తెలుసు. ఇటీవల 'ఆంధ్రా కింగ్ తాలూకాలో పాట రాసి, పాడి తనలోని మరో కోణాన్ని చూపించారు. ఇప్పుడు దర్శకుడిగా తన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్నారు. అయితే టాలీవుడ్ లో గత అనుభవాలను చూస్తే హీరో నుంచి దర్శకుడిగా మారడం అనేది పెద్ద రిస్క్ అని చెప్పాలి. కొందరు సక్సెస్ అయినా, చాలామంది మాత్రం ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయారు. అందుకే ఇప్పుడు అందరి చూపు రామ్ పైనే ఉంది. ఆయన ఆ భారీ బాధ్యతలు ఈజీగా డీల్ చేస్తారా? దర్శకుడిగా కూడా సక్సెస్ అవుతారా? అన్న ఆసక్తి కనిపిస్తోంది.



## సూర్యకు అదే కలిసొచ్చిందా?



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య గత కొంతకాలంగా సరైన బ్లాక్ బస్టర్ కోసం ఎదురుచూస్తున్నారు. భారీ అంచనాల మధ్య వచ్చిన కంగువ, రెట్రో సినిమాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోవడంతో అభిమానుల్లో కూడా కొంత నిరాశ కనిపించింది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా విడుదలైన కరుప్పు సినిమా ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద హాట్ టాపిక్ గా మారింది. తెలుగులో వీరభద్రుడు పేరుతో విడుదలైన ఆ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సృష్టించింది. సినిమా ఒక రోజు ఆలస్యంగా థియేటర్లలోకి వచ్చినా, ఓపెనింగ్స్ మాత్రం బాగానే దక్కించుకుంది. అయితే సినిమా విడుదలైన తర్వాత మొదట వచ్చిన స్పందన పూర్తిగా పాజిటివ్ గా లేకపోవడం గమనార్హం. సోషల్ మీడియాలో కొందరు ప్రేక్షకులు కథ, స్క్రీన్ ప్లే, ఎమోషనల్ కనెక్ట్ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. విమర్శకుల నుంచి కూడా మిక్స్ డ్ రివ్యూలే వచ్చాయి. అయినప్పటికీ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబడుతుండటం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించడంతో అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కరుప్పు సినిమాకు కలిసొచ్చిన అంశాల్లో ప్రధానంగా సమ్మర్ సీజన్ ను చెప్పుకోవాలి. గత కొన్ని వారాలుగా థియేటర్లలో పెద్ద సినిమాలు లేకపోవడం కరుప్పు మూవీకి బాగా ఉపయోగపడిందని మూవీ ఎక్స్పర్ట్స్ చెబుతున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్, మాస్ ప్రేక్షకులకు పెద్దగా ఆప్షన్లు లేకపోవడంతో ఆ సినిమా వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో సినిమా పూర్తిగా నెగిటివ్ టాక్ తెచ్చుకోకపోవడం కూడా కలెక్షన్లపై ప్రభావం చూపిందని భావిస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ ఎలిమెంట్స్ కు మాస్ ఆడియన్స్ నుంచి మంచి స్పందన వస్తోందని సమాచారం. కొన్ని ఫైట్స్, ఎలివేషన్ సీన్స్ థియేటర్లలో విజిల్స్ కొట్టేలా ఉన్నాయని అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సూర్య స్క్రీన్ ప్రెజెన్స్ కూడా సినిమాకు ప్రధాన బలం అయిందని చెబుతున్నారు. ఫ్యాన్స్ ను టార్గెట్ చేస్తూ మాస్ కమర్షియల్ ఫార్మాట్ లో తెరకెక్కించిన సినిమా బీ, సీ సెంటర్లలో మంచి వసూళ్లు సాధిస్తోందని టాక్. ఇక సినిమాలో హీరోయిన్ గా త్రిష కృష్ణన్ నటించారు. చాలా కాలం తర్వాత సూర్య-త్రిష జోడీ తెరపై కనిపించడం ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచింది. అలాగే కీలక పాత్రల్లో ఇంద్రాన్స్, స్వసిక విజయ్, యోగిబాబు, ఆడుకాలం నరేన్, మన్సూర్ అలీ ఖాన్, జార్జ్ మార్యన్ తదితరులు నటించారు.

## రష్మిక సడెన్ గా అలా అనేశారేంటి? మరి నెక్స్ట్ ఏంటి?



బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు వరుస విజయాలతో దూసుకెళ్తున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. సాధారణంగా ఎప్పుడూ హుందాగా, చిరునవ్వుతో కనిపించే రష్మిక.. తాజాగా ఓ ఈవెంట్ లో చేసిన కామెంట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఒక చిన్న ఎక్సైట్మెంట్ లో ఆమె చేసిన కామెంట్స్.. అభిమానులు, సినీ ప్రేక్షకుల మధ్య చర్చకు దారితీశాయి. ప్రస్తుతం పాన్ ఇండియా హీరోయిన్ గా బిజీగా ఉన్న రష్మిక చేతిలో తెలుగు, హిందీ భాషల్లో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ లో ఆమె క్రేజ్‌రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలోనే ఆమె యాక్ట్ చేస్తున్న లేటెస్ట్ మూవీ కాక్ టెయిల్ 2 పై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. సినిమాలో షాహిద్ కపూర్, కృతి సనన్ తో కలిసి రష్మిక నటిస్తున్నారు. తాజాగా ఆ సినిమాకు సంబంధించిన సాంగ్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి మూవీ టీమ్ మొత్తం హాజరైంది. నిర్మాత దినేష్ విజన్, దర్శకుడు హోమీ అదజానియా, సంగీత దర్శకుడు ప్రీతమ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్లు కృతి సనన్, రష్మిక స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. ఆ ఈవెంట్ లో మాట్లాడిన రష్మిక.. తన కో హీరోయిన్ కృతి సనన్ అందాన్ని ప్రశంసిస్తూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కాక్ టెయిల్ 2 లో కృతి చాలా హాలిట్ గా కనిపించిందని, అది ప్రపంచానికే తెలుసంటూ ఆమె చెప్పారు. అయితే మాట్లాడుతున్న సమయంలో ఎక్సైట్మెంట్ లో అనుకోకుండా ఒక అభ్యంతరకర పదం ఉపయోగించారు. వెంటనే తాను ఏమి మాట్లాడానో గ్రహించిన రష్మిక.. సారీ దాన్ని మ్యూట్ చేయండంటూ నవ్వేశారు. దీంతో అక్కడున్నవారంతా ఒక్కసారిగా నవ్వేశారు. ప్రేక్షకుల నుంచి కూడా పెద్ద ఎత్తున రెస్పాన్స్ వచ్చింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు అభిమానులు మాత్రం రష్మికను సమర్థిస్తున్నారు. ఆమె చాలా నేచురల్ గా మాట్లాడుతుందని, ఎక్సైట్మెంట్ లో అలాంటి పొరపాట్లు జరుగుతాయంటూ కామెంట్లు చేస్తున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma